పాలమూరు అభివృద్ధే లక్ష్యం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



సీసీరోడ్లు, డ్రైనేజీకి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 15: పాలమూరు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలు, నగర పాలక సంస్థ పరిధిలోని వార్డుల్లో అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని ధర్మాపూర్‌లో ఉపాధి హామీ ద్వారా రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులకు ఎంపీ డీకే.అరుణతో కలిసి శంకుస్థాపన చేశారు. స్కిల్ నాలెడ్జ్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ నగరాల ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీయూఎఫ్ఐడీసీ) ఆధ్వర్యంలో పద్మావతికాలనీ, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల, క్రిస్టియన్‌పల్లి చర్చి సమీపంలోని పలు ప్రాంతాలతోపాటు వార్డు నెం.10, 11, 20, 21తోపాటు హెచ్ఎం పంక్షన్‌హాల్, వీరన్నపేటలోని 15, 31, 32, 33, 34 వార్డుల్లో, రాజేంద్రనగర్, శెట్టి కాంప్లెక్స్ పరిధిలోని వార్డు నెం.37, 38, 39 ప్రాంతాల్లో సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. కలెక్టర్ బంగ్లా సమీపంలోని వివేకానంద కమ్యూనిటీ హాల్‌లో మెప్మా ఆధ్వర్యంలో మహిళా టైలరింగ్ సెంటర్ ప్రారంభించారు. కోయిల కొండ ఎక్స్ రోడ్ దగ్గర నిర్మాణంలో ఉన్న జంతు వధశాల పనులు పరిశీలించారు. మదీనా మజీద్ సమీపంలో ఏర్పాటు చేసిన దావత్ ఈ ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్‌పై మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ వైజర్లు, ఆర్పీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు అభివృద్ధిలో అందరినీ కలుపుకొని వెళ్తామన్నారు. మెట్టుగడ్డలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను గ్లోబల్ కాపబిలిటీ సెంటర్ కంట్రోల్స్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది బృందంతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్వరి గుట్ట పై తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. గడియారం చౌరస్తా వద్ద ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వన్ టౌన్ సీఐ అప్పయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మక్సూద్, మోయిన్‌అలీ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవితకు బాటలు

- జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్
- ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ కోర్సు ప్రారంభం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 15: ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటుతో చదువులో వెనుకబడిన విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు పడనున్నాయని డీఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. జిల్లాలో తొలివిడుతగా 10 పాఠశాలలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లు ప్రారంభించామని.. త్వరలో మరో 31 పాఠశాలల్లో కూడా ఈ రకమైన ల్యాబ్‌లను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోజువారి కృత్రిమ మేథస్సు అనువర్తనాల్లో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి ఈ ల్యాబ్ రూపొందించబడిందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆధునిక ఆవిష్కరణలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో అపార అవకాశాలుంటాయని తెలిపారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో డీఈవో దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల్లో ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలు యాదవ్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, హెచ్ఎం అంజలీదేవి, పీఎస్ హెచ్ఎం శ్రీకాంత్, ఆర్పీ సోమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట రూరల్, మార్చి 15: వెనుకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా నేర్చుకోవడానికి శనివారం పేట మండలంలోని జాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ తరగతులను డీఈవో గోవిందరాజులు ప్రారంభించారు. విద్యార్థులు ఏఐ తరగతులను సద్వినియోగం చేసుకొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇది విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనంతరం టీఎల్ఎం, ఎఫ్ఎల్ఎం అమలును పరిశీలించారు. యాదయ్యశెట్టి, భాను ప్రకాశ్‌తోపాటు హెచ్ఎం పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ తరగతులను ఎంఈవో బాలాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం సునీత, కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణసింగ్, శశికుమార్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోర్సు ప్రారంభం

దేవరకద్ర, మార్చి 15: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును బోధించేందుకు మండలంలోని డోకూర్, గోపన్‌పల్లి పాఠశాలల్లో ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించినట్లు ఎంఈవో బాలరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థులకు విద్యాబోధన చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో పేద విద్యార్థులకు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందన్నారు. ఎవన్ విద్యాబోధనతో వెనుకబడిన విద్యార్థులకు తెలుగు, గణితం పాఠ్యాంశాలను చక్కగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి ఏఐ పాఠాలు వింటున్న డీఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, మార్చి 15: మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎంఈవో కృష్ణారెడ్డి ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ (కృత్రిమ మేధ) తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యసన సామర్థ్యాలను సాధించడంలో విద్యార్థులకు ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అశోక్, విద్యాకమిటీ చైర్‌పర్సన్ వెంకటమ్మ, మాజీ సర్పంచులు భీమయ్య గౌడ్ ఈదప్ప, నాయకులు గోపాల్‌రావు, శెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు చందుజమన్, ఉషనప్ప తదితరులు పాల్గొన్నారు.

హర్ష టయోట గ్రామీణ మహోత్సవం

మేళాను ప్రారంభిస్తున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నిరంజన్

మహబూబ్‌నగర్, మార్చి 15: హర్ష టయోట ప్రకటించిన గ్రామీణ మహోత్సవ మెగా ఎక్స్ఛేంజ్ ప్రీ ఓనర్ కార్ మేళాను మూడు రోజులపాటు ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన మెగా మేళాను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నిరంజన్ ప్రారంభించారు. మేళాలో అడిషనల్ డిస్కౌంట్ రూ.10వేలు, స్పాట్ బుకింగ్ తగ్గింపు ఉంటుందన్నారు. మేళాలో టయోటో హర్ష కంపెనీ వారు అందిస్తున్న ఆఫర్లను ప్రజలు వినియోగించుకొని కార్లను కొనుగోలు చేయాలని కోరారు.

ఇంటి నిర్మాణ సామగ్రి చోరీ

నవాబ్‌పేట, మార్చి15: మండలంలోని అమ్మాపూర్‌కు చెందిన కావలి లక్ష్మి నూతన ఇంటి నిర్మాణ సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కావలి లక్ష్మి తన ఇంటి నిర్మాణంలో భాగంగా టైల్స్, యుపీవీసీ విండోలు ఇంటికి బిగించేందుకు కొనుగోలు చేసి తీసుకొచ్చి ఇంటి ఆవరణలో పెట్టింది. అదనుగా భావించిన కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి వాటిని ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారుగా రూ.80వేలు ఉంటుందని ఎస్సై వివరించారు. అదే గ్రామానికి చెందిన మాల ఆంజనేయులుపై అనుమానం ఉన్నదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాణ్యత లేకుంటే తమ దృష్టికి తేవాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- నిడ్జింత ఉన్నతపాఠశాల ఆకస్మిక తనిఖీ

మద్దూర్(కొత్తపల్లి), మార్చి15: కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జెడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైనా సమయానికి అందుతుందా?లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యత లేక పోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదోతరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థుల గదిని పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫిషియల్ ఇంటిలీజెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయోపార్క్‌లో నాటిన మొక్కలను వాటి పరిరక్షణ గురించి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో పార్క్‌ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమై ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి, ఎంపీడీవోను దానికి సబంధించిన తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్‌డ్రెస్ విషయంపై కలెక్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్, హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిడ్జింతలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే వరకు పోరు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 15: ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించి అమల్లోకి తీసుకొచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మహేశ్‌మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ పాలమూరు యూనివర్సిటీ ఎదుట ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదిగల ఉద్యమాన్ని అణచివేసే నియంతృత్వ విధానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని లేదంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అసెంబ్లీలో మాట్లాడి.. ఇప్పుడెందుకు ఆ మాట మీద నిలబడటం లేదన్నారు. అసెంబ్లీల్లో ఇచ్చిన మాటను తప్పిన ముఖ్యమంత్రికి తెలంగాణను పాలించే అర్హత లేదన్నారు. మాదిగల పోరాటం నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని ఉద్యోగాల భర్తీలో మాదిగలకు, అన్ని ఉప కులాలలకు న్యాయం జరగాలనేదే తమ ఉద్దేశమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను ఎప్పుడో చెత్తబుట్టలో పడేసిందన్నారు. ఇప్పుడు ఆకస్మాత్తుగా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ నిరుద్యోగుల మీద కపట ప్రేమ చూపిస్తుందన్నారు. 17వ తేదీన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం తెస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఈ వారం రోజుల ఉద్యోగ ఫలితాలు నిలిపివేస్తే ఏం నష్టం వస్తుందో తెలపాలని ప్రశ్నించారు. కేవలం ఎస్సీ కేటగిరీలోని ఉద్యోగాలన్నీ మాలలకు దోచిపెట్టడానికే కుట్ర బుద్ధితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్, వర్సిటీ అధ్యక్షుడు గణేశ్, జిల్లా ప్రచార కార్యదర్శి రాము, వర్సిటీ కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు నాగేందర్, నరేశ్, రవి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పీయూ ఎదుట డప్పు కొడుతూ.. మాట్లాడుతున్న మహేశ్, గణేశ్

బైక్‌ను ఢీకొట్టిన కారు: వ్యక్తికి గాయాలు

నవాబ్‌పేట, మార్చి15: మండలంలోని కాకర్లపహాడ్ శివారులో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో ఫతేపూర్ గ్రామానికి చెందిన కటికె శివకుమార్(22) యువకుడికి గాయాలైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. శివకుమార్ జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా.. కొందుర్గు గ్రామానికి చెందిన ముస్తాక్ అహ్మద్ నవాబ్‌పేట మీదుగా జిల్లా కేంద్రం వైపు కారులో వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో శివకుమార్‌కు తీవ్రగా యాలైనట్లు ఎస్సై తెలిపారు. శివకుమార్ తండ్రి మొగులాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నారాయణపేట రూరల్, మార్చి15: పేట మండలంలోని శాసన్‌పల్లి శివారులో కొంత మంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా పేకాట స్థావరంపై నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 3బైకులు, 5 సెల్‌ఫోన్లు, రూ.2 400 నగదు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

చిరుత దాడిలో గేదె మృతి

ధన్వాడ, మార్చి 15: చిరుతదాడిలో గేదె మృతిచెందిన ఘటన ధన్వాడ మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఘటనకు సంబంధించిన వివరాలిలా.. మండల కేంద్రానికి చెందిన రైతు చెట్టుకింది కథలప్ప పొలంలో శుక్రవారం రైతు గేదెను కట్టేసి ఇంటికెళ్లాడు. శనివారం ఉదయం వచ్చి చూసేసరికి గేదె మృతిచెందింది. ఈ విషయమై ఫారెస్టు బీట్ అధికారి మల్లేశ్‌కు ఫిర్యాదు చేయగా.. చిరుత దాడిలో గేదె మృతి చెందినట్లు తెలిపారు. సూమారు రూ.50వేల నష్టం వచ్చినట్లు రైతు తెలిపారు.

రూ.4,655 ధర పలికిన జొన్నలు

నారాయణపేట టౌన్, మార్చి 15: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం 415 క్వింటాళ్ల జొన్నలు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 4,655, కనిష్ఠంగా రూ. 2,600 ధర పలికాయి. అదేవిధంగా 8 క్వింటాళ్ల పెసళ్లు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.7,571, కనిష్ఠంగా రూ.7,455 ధర పలికాయి. 45 క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.6,239, కనిష్ఠంగా రూ.4,150 ధర పలికాయి. 11 క్వింటాళ్ల అలసందలు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 7,113, కనిష్ఠంగా రూ.7,050 ధర పలికాయి. 22 క్వింటాళ్ల ఎర్ర కందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.7,081 కనిష్ఠంగా రూ.5,839 ధర పలికాయి. 5 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.7,000, కనిష్ఠంగా రూ. 6,900 ధర పలికాయి. 42 క్వింటాళ్ల చింతపండు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 13,011, కనిష్ఠంగా రూ. 5,500 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తాం

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 15: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని సీఐటీయూ అనుబంధ సంఘాలు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఈనెల 17, 18వ తేదీన 48గంటలపాటు దీక్ష చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు సీఐటీయూ నాయకులు కురుమూర్తి, కమరలి, సలీం శనివారం అదనపు కలెక్టర్ మోహన్‌రావును కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి మాట్లాడుతూ.. కలెక్టరేట్ వద్ద చేపట్టే అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ దీక్షకు అన్ని సంఘాలవారు తరలిరావాలని పిలుపునిచ్చారు.

17, 18న అంగన్‌వాడీల ధర్నా

వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నారాయణపేట టౌన్, మార్చి 15: అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద అంగన్‌వాడీ ధర్నా, వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం అన్నారు. శనివారం ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయంలో కార్యాలయ అధికారిణి శ్రీలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 18వేలు అమలు చేయాలని, ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ, మొబైల్ సెంటర్స్‌ను వెనక్కి తీసుకోవాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ధర్నాలో నారాయణపేట ప్రాజెక్టులోని అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుజాత, సుమిత్ర, భాగ్యలక్ష్మి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kethavath Mohan S/o K.Kishan, aged 23 years, Occ: Business, R/o H.No.6-163, Dakyanayak thanda, Gundiyal Village, Hanwada Mandal, Mahabubnagar Dist,. **Applicant / Borrower,** K.Devamma W/o K. Kishan, aged 61 years, Occ: Agriculture, R/o H.No. 6-163, Dakyanayak thanda, Gundiyal Village, Hanwada Mandal, Mahabubnagar Dist, **Co-applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential House plot no. 36 &37,extent 400 Sq. yards, in Sy.no.777 situated within the limits of Hanwada Village & Mandal, Mahabubnagar Dist., **bounded by: East:** Plot no.38, **West:** Plot no.35, **North:** Plot no.39, **South:** 20ft road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Doma Narsamma W/o Shetikeri Naresh Kumar, aged 40 years, Occ: Business,R/o H.No.1-16, Annasagar Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist,. **Applicant / Borrower,** Shetikeri Naresh Kumar S/o Shetikeri Mahabub, aged 45 years, Occ: Business, H.No.1-16, Annasagar Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist. **Co-applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house No.1-49, extent 82Sq.yards, block No.1, RCC roof plinth area 396 Sq.fts. situatd within the limits of Annasagar Village, Bhoothpur Mandal, Mahabubangar Dist., **bounded by: East:** Open place of Shetikeri Naresh Kumar, **West:** Open place of Shetikeri Naresh Kumar, **North:** 10ft. wide Road, **South:** House of Shetikeri Naresh Kumar.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

చట్టంపై అవగాహన ఉండాలి

నారాయణపేట, మార్చి 15: వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవ జీవితంలో వస్తు వినియోగం తప్పనిసరి అన్నారు. ఏదైనా ఒక వస్తువు కొన్న తర్వాత అది నకిలీ, నాసిరకం అని తేలితే ఆ వస్తువు అమ్మిన వ్యాపారిపై, ఉత్పత్తిదారుపై వినియోగదారుల ఫోరంలో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. వినియోగదారుల హక్కుల చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలన్నారు. ప్రతిరెండు నెలలకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారుల ఫోరం సభ్యుడు అశోక్ మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుండి చనిపోయే వరకు ప్రతిఒక్కరూ వినియోగదారులేే అని తెలిపారు. కల్తీ రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలన్నారు. ప్రతి వస్తువు నకిలీదా, మంచిదా అని తెలిపేందుకు హాల్‌మార్క్, ఐఎస్ఐ మార్కు గుర్తులు ఉంటాయన్నారు. వాటిని చూసిన తర్వాతే వస్తువు కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి బాల్‌రాజ్, డీసీఎం మాసన్న, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, వినియోగదారుల ఫోరం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 15: అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హస్నాపూర్, శేరిపల్లి(హెచ్)లో సీసీరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మండలంలోని భట్టుపల్లిలో 53ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంతింటి కల ప్రతిఒక్కరికీ ఉంటుంది. దాన్నే తీర్చే బాధ్యత ప్రభుత్వమే తీసుకుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరచారి, తాసీల్దార్ జయలక్ష్మి, ఏఈ స్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

PLOT FOR SALE

★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కందూరు రామలింగేశ్వరస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

నయనానందం.. రామస్వామి రథోత్సవం

మూసాపేట(అడ్డాకుల), మార్చి 15: కందూరు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధానఘట్టమైన రథోత్సవం శనివారం తెల్లవారుజామున నయనానందకరంగా సాగింది. రామలింగేశ్వరస్వామి వెండి(నిజరూప) ముఖాను, నాగపడిశేను గ్రామం నుంచి మంగళవాయిద్యాలు, భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ, బాణాసంచా కాల్చుతూ ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొచ్చారు. అనంతరం పూజారులు నిత్యోపాసన, రుద్రహోమం, బలిహరణ పూజా కార్యక్రమాలు చేశారు. రథాన్ని ఆలయం నుంచి జాతర ప్రాంగణం వరకు లాగారు. తెలంగాణ, ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తొక్కిసలాట జరగకుండా అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నారాయణపేట టౌన్, మార్చి 15: జిల్లాలో నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీపీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి నర్సింహులు, ఉపాధ్యక్షుడు నర్సింహ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో జీపీ కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్‌లో విడుదల చేసిన నిధులు కొన్నినెలల పెండింగ్ వేతనాలకే సరిపోయాయని, మళ్లీ యథావిధిగా కొన్ని గ్రామాల్లో రెండు మరికొన్ని గ్రామాల్లో నాలుగు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. మల్టీపర్పస్ కార్మికులకు ఇచ్చేదే రూ.9500 అని అదికూడా నెల నెలా ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. డిసెంబర్ నెల నుంచి అకౌంట్లలోనే వేతనాలు జమ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కరి అకౌంట్లలో జమ చేయలేదన్నారు. నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో అధికారులు, పాలకులకు అర్థం కాక పోవడం శోచనీయమన్నారు. జీతాలు చెల్లించని పక్షంలో కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, రాంచందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు